## క్లుప్తంగా

### శాస్త్రీ సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

భైంసాటౌన్: దేశానికి మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ అందించిన సేవలు మరువలేనివని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని గాంధీగంజ్ ఎదుట బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో శాస్త్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణాధ్యక్షుడు మల్లేశ్వర్, కౌన్సిలర్ గౌతం పింగ్లే, నాయకులు పోశెట్టి, వేణు, నర్సయ్య, శ్రీనివాస్, కార్తీక్, ప్రవీణ్ తదితరులున్నారు.

### పారిశుధ్య కార్మికుల ఆందోళన

నిర్మల్‌టౌన్: తమకు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని పట్టణంలోని మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు చేపట్టిన ఆందోళన బుధవారం రెండో రోజుకు చేరింది. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కార్మికులు వేడుకుంటున్నారు.

### పీఆర్టీయూ పెంబి మండల కార్యవర్గం

పెంబి: పీఆర్టీయూ పెంబి మండల కార్యవర్గాన్ని నిర్మల్‌లో జిల్లా అధ్యక్షుడు సాయన్న, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీఆర్టీయూ పెంబి మండలాధ్యక్షుడిగా బామండ్ల శంకర్, ప్రధాన కార్యదర్శిగా బుక్య సుభాష్, ఉపాధ్యక్షులుగా స్వరాజ్, రవీందర్ ఎన్నికయ్యారు. గంగాధర్‌రావు, నర్సయ్య, రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### లోఓల్టేజీ సమస్య పరిష్కరిస్తాం

ఖానాపూర్: పట్టణంలోని ఇంద్రానగర్, పద్మావతినగర్ కాలనీల్లో లోఓల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని ఇంద్రానగర్, పద్మావతినగర్ కాలనీల్లో పర్యటించి లోఓల్టేజీ సమస్యను తెలుసుకున్నారు. విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరిమి సురేశ్, సతీశ్, నవీన్, వాసేఖాన్, దామోదర్, రాజేందర్, సుందర్, హరీశ్, మున్నా తదితరులు ఉన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న విఠల్‌రెడ్డి

భైంసాటౌన్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి బుధవారం పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అబ్దుల్ అజీజ్‌కు రూ.40వేలు, ఎండీ మస్తాన్‌కు రూ.లక్ష, సబా తరాన్నుమర్‌కు రూ.62,500, ఫర్హాత్ ఖానంకు రూ.16వేలు, రహీం అహ్మద్‌కు రూ.60వేల విలువైన చెక్కులు మంజూరవగా.. వారి కుటుంబసభ్యులకు అందించారు. ఆనంద్‌రావు పటేల్, తోట రాము, ఇక్బాల్, ఉమర్ కురేషి, హైమద్ ఖాన్, భూమన్న, దత్తురామ్, మహిపాల్, సుధాకర్, రాజేశ్వర్ ఉన్నారు.

### బతుకమ్మ వేడుకలు



బతుకమ్మల వద్ద చిన్నారులు, టీచర్లు

కుభీర్: మండల కేంద్రంలోని చాణుక్య సంస్కృతీ పాఠశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అనంతరం వాగులో నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ నరేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### వర్షంతో పంటలకు నష్టం



కుంటాలలో తడిసి ముద్దయిన సోయాపంట

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన వర్షంతో పంటలకు నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన మొక్కజొన్న, సోయాబీన్ పంటలు తడిసి ముద్దయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో 3 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో సాయికృష్ణ తెలిపారు.

### ముధోల్ చేరిన పాదయాత్ర

కుభీర్/ముధోల్: కుభీర్ మండలంలోని గాలి సింగ్ తండాకు చెందిన సేవాలాల్ మహారాజ్ కీన్వార్ట్ తాలూకా మదనాపూర్ పీఠాధిపతి గంగేశ్వర్ మహారాజ్ ఆధ్వర్యంలో బాసరకు పాదయాత్రగా బయలు దేరారు. ఈ పాదయాత్ర బుధవారం ముధోల్‌కు చేరుకోగా గ్రామస్తులు పల్లకికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వెంట వచ్చిన వారికి అన్నదానం ఏర్పాటు చేశారు.

# మహాత్ముడికి ఘన నివాళి

ప్రపంచానికి అహింసా, శాంతి సిద్ధాంతాలు బోధించిన మహాత్ముడు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పలువురు పేర్కొన్నారు. బుధవారం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద గాంధీజయంతి నిర్వహించారు. పలుచోట్ల మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రీ జయంతి నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధికారులు, పాలకులు, రాజకీయ పార్టీలు, సంఘాల నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



బాసర: దొడ్డపూర్‌లో నివాళులర్పిస్తున్న జనం



మామడ మండల పరిషత్ కార్యాలయంలో..



నర్సాపూర్ (జి)లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



కడెం ఎంపీడీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి



ఖానాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



లోకేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో..



భైంసాలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కుభీర్‌లోని గాంధీ విగ్రహం వద్ద..



కుంటాలలో డీపీవో శ్రీనివాస్, అధికారుల నివాళి



తానూరు : ఉమ్రి(కే)లో నివాళులర్పిస్తూ..



లక్ష్మణచాంద: పొట్టపెల్లిలో..



దస్తురాబాద్‌లో..



ముధోల్‌లోని భట్టీగల్లీలో గాంధీ విగ్రహం వద్ద..



సోన్ : న్యూబొప్పారంలో..

### నీటి సమస్య పరిష్కరించాలి

నర్సాపూర్(జి): మండలంలోని అంజనీతాండ, సాయినగర్ తాండల్లో వారం రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని బుధవారం పంచాయతీ కార్యదర్శి సంస్కృతికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

### సేవాలాల్ ఆలయ కమిటీ

కడెం: మండలంలోని చిన్నబెల్లాల్‌లో గ్రామ సేవాలాల్ ఆలయ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా పాల్త్య సురేశ్, వైస్ చైర్మన్‌గా పాల్త్య మల్లేశ్‌నాయక్ ఎన్నికయ్యారు. తండానాయక్ నునవత్ తిరుపతి, కారోబారి నరేందర్, కిమ్య నాయక్, రాజేశ్ నాయక్, తిరుపతి, శేఖర్, హరిలాల్, భాగ్య తదితరులు ఉన్నారు.

### అన్నదానం

నిర్మల్‌టౌన్: అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అన్నదానం చేశారు. సమితి సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి అమావాస్య రోజు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, సమితి అధ్యక్షుడు కోటగిరి గోపి, ప్రధాన కార్యదర్శి నాంపల్లి హరివర్మ, కోశాధికారి కందుల శేఖర్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### 'బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి'

భైంసాటౌన్: పట్టణంలో గడ్డెన్నవాగు ప్రాజెక్టు వద్ద గురువారం నిర్వహించే బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని మున్నూరుకాపు మిత్రమండలి సభ్యులు కోరారు. బుధవారం భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్‌కుమార్‌ను వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా బందోబస్తు చేపట్టాలని విన్నవించారు. కార్యక్రమంలో మిత్రమండలి అధ్యక్షుడు గాలి రవి, ప్రధాన కార్యదర్శి గజ్జారాం, కోశాధికారి వినోద్, ఉపాధ్యక్షుడు పోశెట్టి తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చిదిద్దాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కడెం: ప్లాస్టిక్ రహిత మండలంగా కడెంను తీర్చిదిద్దాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. 'స్వచ్ఛతా హీ సేవా'కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టీల్‌బ్యాంక్‌ను డీఆర్డీవో విజయలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ప్లాస్టిక్ వినియోగంతో అనర్థాలున్నాయని.. బట్ట సంచిని తీసుకెళ్లి కూరగాయలు, కిరాణ సరుకులను తెచ్చుకోవాలని కోరారు. డీఆర్డీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు జీపీ కార్యాలయాల్లో స్టీల్‌బ్యాంక్‌ల ఏర్పాటుకు శ్రీకారం



కడెంలో స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, డీఆర్డీవో విజయలక్ష్మి

చుట్టామన్నారు. మండలంలో కడెం, నచ్చన్‌ఎల్లాపూర్, మద్దిపడగ గ్రామాల్లో స్టీల్‌బ్యాంక్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేసి పారిశుధ్య కార్మికులను సన్మానించారు.

**హైడ్రా తేవాలని కోరాం..**

చెరువులు, కుంటల పరిరక్షణకు ప్రతి మండలానికి హైడ్రా మాదిరి కమిటీ తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యేలమంతా కోరామని బొజ్జు పటేల్ పేర్కొన్నారు. త్వరలోనే జిల్లా, మండలానికో హైడ్రా వస్తుందన్నారు. ఇటీవల ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించి.. కబ్జాకు గురైన ప్రాజెక్టులు, చెరువుల భూములను కాపాడాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఎంపీడీవో అరుణ, ఎంపీవో కవిరాజు, ఏపీవో జయదేవ్, ఏపీఎం రాజారాం, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

దస్తురాబాద్: సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన పెంచుకోవాలని ఎస్సై శంకర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని భూత్కూర్‌లో సైబర్ నేరాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీలను ఇతరులకు చెప్పవద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రావణ్, షఫి, శ్రీనివాస్, గ్రామస్తులు గోపి, తిరుపతి, నాగరాజు, రాజన్న, గణేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

0సైబర్ నేరాల బారిన పడకుండా యువత అవగాహన పెంచుకోవాలని సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎల్‌వీ రమణారావు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి నెల మొదటి బుధవారం సైబర్



నిర్మల్‌లో మాట్లాడుతున్న ఎస్సై రమణారావు

జాగూర్తా దివాస్‌లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సైబర్ మోసాల బారిన పడితే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రాజేశ్వర్, పోలీస్ సిబ్బంది, ప్రయాణికులు ఉన్నారు.

### నేటి నుంచి వేంకటేశ్వరస్వామి సేవ

ఖానాపూర్: పట్టణంలో ఈనెల 3వతేదీ నుంచి 12 వరకు శ్రీ వేంకటేశ్వరస్వామి సేవ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు అడ్డగట్ల రాజన్న తెలిపారు. బుధవారం పట్టణంలో మాట్లాడారు. 3 నుంచి 6 వరకు శాంతినగర్, శివాజీనగర్, సాయినగర్, శ్రీరాంనగర్‌లో సేవ ఊరేగింపు ఉంటుందన్నారు. 7న లారీ అడ్డా, శివాజీ విగ్రహం, అంబేద్కర్‌నగర్, అంగడిబజార్, 8న పద్మావతినగర్, టవర్స్‌కాలనీ, ఇంద్రానగర్, 9న టీజీబీ, శాంతినగర్‌లో, 10న విద్యానగర్, వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో, 11న శాంతినగర్ బుర్జులో, 12న శాంతినగర్, శివాజీనగర్, శ్రీరాంనగర్ మీదుగా గోదావరి తీరం వరకు ఊరేగింపు నిర్వహించి తిరిగి ఆలయ ప్రవేశం ఉంటుందని.. భక్తులు పాల్గొనాలని కోరారు.

### 'ఉపాధి' గ్రామసభలు

తానూరు: మండలంలోని గ్రామాల్లో 2025–26 ఆర్థికసంవత్సరంలో చేపట్టే ఉపాధి పనుల గుర్తింపునకు బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రణాళికలు తయారు చేసి గ్రామస్తులు, ఉపాధి కూలీలకు చదవి వినిపించారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో గంగాధర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: మండలంలోని గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కింద 2025–26లో చేపట్టే పనుల గుర్తింపునకు బుధవారం గ్రామసభలు నిర్వహించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో నవనీత్‌కుమార్, ఎంపీవో మోహన్‌సింగ్, ఈజీఎస్ ఏపీవో హరిలాల్, ఈవో రాజేశ్వర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టే ఉపాధి పనుల గుర్తింపునకు బుధవారం మండలంలోని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. పొట్టపెల్లి గ్రామసభలో ఎంపీడీవో రాధ పాల్గొని గ్రామస్తుల అభిప్రాయాలు సేకరించారు. ఏపీవో ప్రమీల, కార్యదర్శి ప్రియాంక తదితరులున్నారు.

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్‌లో 2025–26లో చేపట్టే ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామసభ నిర్వహించారు. ఈసీ అనిల్, ఏఫ్ సికిందర్, కార్యదర్శి ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలోని 13 గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామసభల్లో తీర్మానం చేశారు. ఎంపీవో రమేశ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, అనిల్, రంజిత్ పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**పీసీసీ అధ్యక్షుడిని కలిసిన సమత సుదర్శన్**

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ గ్రామానికి చెందిన సమత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు సమత సుదర్శన్ బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం కన్వీనర్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్, సమత ఫౌండేషన్ నిర్వాహకులు సాహెబ్ రావు, గైని రాజశేఖర్ ఉన్నారు.

**బతుకమ్మ వేడుకలు**

దస్తురాబాద్ : మండలంలోని బుట్టాపూర్, గొడిసేర్యాల, మున్యాల, దస్తురాబాద్, భూత్కూర్, రేవోజీపేట, మల్లాపూర్, ఆకొండపేట, దేవునిగూడెం గ్రామాల్లో ఎంగిలపూల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అనంతరం సమీపంలోని వాగుల్లో నిమజ్జనం చేశారు.

**పత్రాలు పంపిణీ**

దస్తురాబాద్: మండలంలోని బుట్టాపూర్‌లో సబ్సిడీపై అందించే వంటగ్యాస్‌కు సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీవో రమేశ్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నరేశ్‌రెడ్డి, రమేశ్‌రావ్, పలువురు నాయకులు రంజిత్, హన్మగౌడ్, సుధాకర్, గూడ శేఖర్, మహిళలు పాల్గొన్నారు.

**మున్సిపాలిటీ చేయాలని తీర్మానం**

ముధోల్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఈవో ప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ ముధోల్‌లో 10వేల ఓటర్లు, 25వేల జనాభా ఉందని.. మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చాలని గ్రామస్తులు తీర్మానం చేశారు. అనంతరం అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివకుమార్, మాజీ ఎంపీటీసీ భూమేశ్, కోరి పోతన్న, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయండి**

భైంసారూరల్: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండలంలోని వానల్‌పాడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలని కోరుతూ బుధవారం గ్రామస్తులు ఎంపీవో మోజం హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు శ్రీనివాస్, గణేశ్‌పటేల్, రాంకుమార్, ముత్యంరెడ్డి, సాయారెడ్డి, దిగంబర్, సుభాశ్ తదితరులున్నారు.

**యువకుడిని కాపాడిన పోలీసులు**

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో తిరుమల లాడ్జి పక్కన మంగళవారం అర్ధరాత్రి ఫిట్స్ వచ్చి అపస్మారక స్థితిలోకి వెళ్లిన యువకుడిని పెట్రోలింగ్ పోలీసులు కాపాడి ఆసుపత్రికి తరలించారు. విధుల్లో ఉన్న డయల్ 100 పట్టణ పోలీస్ సిబ్బంది రాథోడ్ అనిల్, కానిస్టేబుల్ సురేందర్ యువకుడికి ప్రథమ చికిత్స చేసి 108అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లారు.

**యువకుడిపై కేసు**

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని బోయవాడలో మంగళవారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేశారు. ఓ యువకుడు తాగిన మైకంలో కాలనీవాసులను దూషిస్తూ అసౌకర్యం కలిగించినందుకు యువకుడిపై న్యూసెన్స్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు.

**వాహనాల తనిఖీ**

భైంసారూరల్: మండలంలోని మాటేగాం టోల్‌ప్లాజా వద్ద బుధవారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా పత్రాలు సరిగా లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

## గ్రామాల్లో స్టీల్‌బ్యాంకులు ఏర్పాటు

ఖానాపూర్: పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా బుధవారం మండలంలోని సింగాపూర్‌లో స్టీల్ బ్యాంకును మండల ప్రత్యేకాధికారి జీవరత్నం ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు దాతలు రూ.15వేలతో సమకూర్చిన స్టీల్ సామగ్రిని పంచాయతీ కార్యాలయానికి అందజేశారు. ఎంపీవో రత్నాకర్‌రావు, రామకృష్ణ, దయానంద్, హైదర్, కొమురేశ్, లావణ్య, శంకర్, రాజన్న, రవి, కార్యదర్శి లావణ్య ఉన్నారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలో స్టీల్ బ్యాంక్‌ను ఎంపీడీవో రమేశ్ ప్రారంభించారు. మండలంలో బుట్టాపూర్, మున్యాల, దస్తురాబాద్ గ్రామాల్లో స్టీల్‌బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎంపీవో రమేశ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్, సోన్, గంజాల్ గ్రామాల్లో స్టీల్‌బ్యాంకులను ఎంపీడీవో సురేశ్ ప్రారంభించారు. ఒక్కో గ్రామానికి రూ.21వేలు కేటాయించి..స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, బకెట్లు తదితర సామగ్రి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఎంపీఓ ఖలీల్ హైమద్, కార్యదర్శులు భూపాల్‌రెడ్డి, లక్ష్మణ్, రాణి తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని గడ్‌చాంద, నగర్, మన్మద్ పుస్పూర్ గ్రామపంచాయతీల్లో స్టీల్ బ్యాంకులను ఎంపీఈవో సోలమాన్‌రాజ్ ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు రాజన్న, ప్రభాకర్ పాల్గొన్నారు.



సోన్ : న్యూవెల్మల్‌లో స్టీల్ సామగ్రితో అధికారులు

కుంటాల: ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీపీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని ఓలాలో స్టీల్‌బ్యాంకును ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో 300 స్టీల్ ప్లేట్లు, 300 గ్లాసులను గ్రామస్తులకు అందజేశారు. ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో ఎంఏ రహీం, ఏపీఎం అశోక్, వీడీసీ చైర్మన్ ఎగ్గం నర్సింలు, కార్యదర్శి యోగేశ్, సీసీ కవిత, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని కుస్లిలో ఎంపీడీవో పుష్పలత, గొల్లమాడలో ఎంపీఓ తిరుపతిరెడ్డి స్టీల్ బ్యాంకులను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కృష్ణ, సంధ్యారెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### శాంతియుతంగా జరుపుకోవాలి

ముధోల్: దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ మల్లేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించగా సీఐ మాట్లాడారు. ఎస్సై సాయికిరణ్, బాబా, అబ్బుబాయి, ఎజాజ్‌జుద్దీన్, తదితరులున్నారు.

నర్సాపూర్(జి): దుర్గాదేవి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై హన్మాండ్లు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో దుర్గాదేవి కమిటీల సభ్యులకు నిర్వహించిన సమావేశంలో



ముధోల్‌లో మాట్లాడుతున్న సీఐ మల్లేశ్

మాట్లాడారు. డీజేలను వాడితే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్సై అజయ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## 6న ఖానాపూర్‌లో జాబ్‌మేళా

ఖానాపూర్: పట్టణంలోని సీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 6న ఆదివారం నిర్వహించే జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ సీఐ సైదారావు, ఎస్సై రాహుల్ తెలిపారు. బుధవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. జీఎంఆర్ గ్రూప్ కంపెనీ, సెక్యూరిటీ సర్వీస్ లిమిటెడ్‌తో పాటు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో 200 సెక్యూరిటీ పోస్టులు ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. వేతనం నెలకు రూ.16వేల నుంచి రూ.18వేల వరకు ఉంటుందని.. పాస్‌పోర్టు కలిగిన నిరుద్యోగులు అర్హులని పేర్కొన్నారు. టీసీఎం(ఎంఎన్‌సీ) కంపెనీ ఆదిభట్ల ఏరియా హైదరాబాద్‌లో 55 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. జీతం నెలకు రూ.20వేలు ఉంటుందని పేర్కొన్నారు. ఇవే పోస్టులకు బెంగళూరులోనూ మహిళలకు 500 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అన్నారు. పదోతరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 35 ఏళ్ల వయస్సు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు ఆధార్, ఎస్సెస్సీ మెమో జిరాక్స్, పాస్‌ఫొటోతో హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు 89857 42390, 93465 58362 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

### సన్మానం

నర్సాపూర్(జి): మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామపంచాయతీల్లో పని చేసే పారిశుధ్య కార్మికులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాథోడ్ కైలాస్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.